ప్రజాశక్తి
శనివారం 27 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 6వ డివిజన్ పప్పుల వీధి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మిద్దె పై ఉన్న సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, స్టేషనరీ సామాగ్రిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దె దుకాణదారులను కమిషనర్ విచారించారు. అద్దె బకాయిలు ఉన్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి షాపులను జప్తు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు డివిజన్ పరిధిలో నూతన డ్రైయిన్ కాలువ ఏర్పాటుకు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పరిశీలించారు. వివిధ ప్రాంతాలలో డ్రైను కాలువల నిర్వహణను కమిషనర్ తనిఖీ చేశారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు శ్రీధర్, నాయకులు, నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దోడు..పేదోడు..!

- చిరువ్యాపారులకు వేధింపులు
- 'వారాహి'కి రెడ్ కార్పెట్
- మున్సిపల్, ట్రాఫిక్ పోలీసుల వ్యవహారం

నెల్లూరు కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పెద్దోడికి ఒక న్యాయం...పేదోడికి మరో న్యాయంగా కనిపిస్తోంది... నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పిల్లల చదువు, జీవనోపాధి కోసం పేదలు వలస వస్తున్నారు... ఆటో లేదా జీవనోపాధి కోసం ప్రజలు చిరువ్యాపారులు, రోడ్డు పక్కన చిన్న బండ్లు పెట్టుకొంటున్నారు. ఇదే క్రమంలో నెల్లూరు నగరంలో బ్రాండెడ్ స్టోర్లు...పెద్ద వ్యాపార సంస్థలు వాలిపో తున్నారు.. అధికారపార్టీ, అధికారుల అండదండలతో పెద్దోళ్లు వ్యాపారాలు సాగుతున్నాయి.. పేదలు, చిరువ్యాపారులు, రోడ్డు సైడ్ దుకాణ దారులను ఇబ్బందులు పెడుతున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఒకప్పుడు 8లక్షల జనాభా ఉన్న నగరంలో ఇప్పుడు 10 లక్షలు దాటినట్లు లెక్కలు చెబుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున నెల్లూరు వలస వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి లేకపోవడం, పిల్లలకు మంచి చదువుల కోసం ఎక్కువ మంది సుదూర ప్రాంతాలైన ఉదయగిరి, మర్రిపాడు, సీతారామపురం, కావలి, సూళ్లూరుపేట వంటి చోట్ల నుంచి ఇక్కడకు వస్తున్నారు. ఆటో డ్రైవర్లుగా స్థిరపడుతున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నారు. టిఫిన్ అంగళ్లు, స్నాక్స్, పండ్లు, టీ అంగళ్లు పెట్టుకుంటున్నారు. కొందరు కూరగాయలు, పండ్లు, కాయకూరలు అమ్ముకుంటున్నారు. పెరిగిన ధరలు, జీవన ప్రమాణాలతో రోజు చిన్న చిన్న వ్యాపారుల చేసుకొని జీవిస్తున్నారు. నగరంలోని మద్రాస్ బస్టాండ్, రాజరాజేశ్వరి దేవాలయం, మాగుంట లేవుట్, స్టోన్‌హౌస్‌పేట, ముత్తుకూరు గేట్, చిన్న, పెద్ద బజార్, భక్తవత్సనగర్, చిల్డ్రన్‌పార్కు రోడ్డు, అయ్యప్పగుడి ఇలా నగరమంతా వ్యాపారాలు సాగిస్తున్నారు. అప్పుడప్పుడు ట్రాఫిక్ పోలీసులు ప్రతాపం చూపి స్తున్నారు. మరో వైపు ట్రాఫిక్ ఇబ్బందులంటూ చర్యలు తీసుకుం టున్నారు. అధికారపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మాగుంట లేవుట్, రాజరాజేశ్వరగుడి, చిల్డ్రన్‌పార్కు, తదితర ప్రాంతాల్లో కొన్ని చోట్ల దుకాణాలు చేసి షాపులు నడుపుతున్నారు.



'వారాహి' సంస్థ రోడ్డుమీద పార్కింగ్ చేసి, వాహనదారులను ఇబ్బందులు పెడుతోన్న దృశ్యం

ఎన్‌టిఆర్ పార్కు వద్ద చిరువ్యాపారులను తొలగించిన దృశ్యం

చిరువ్యాపారుల తొలగింపు..!

మాగుంట లేవుట్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఓవైపు పెద్దోళ్లు, మరో వైపు పేదోళ్లు జీవనం సాగిస్తున్నారు. మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు చిరువ్యాపారుల పై విరుచుకు పడుతున్నారు. మాగుంట లేవుట్‌లోని ఎన్‌టిఆర్ పార్కు వద్ద ఐదేళ్ల నుంచి చిరువ్యాపారుల టిఫిన్ అంగళ్లు, పండ్లు, పానీపూరి, చాట్ మసాలా , నడుపుతున్నారు. గత ప్రభుత్వంలో ఈ పార్కును పడేసినా , వ్యాపారాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పార్కును అభివృద్ధి చేశారు. పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం వైపు అధికారపార్టీకి చెందిన కొందరు వ్యక్తులు స్థలం ఆక్రమించి, షాపులు ఏర్పాటు చేశారు. తాజాగా రెండు రోజుల క్రితం పార్కు ఎదురుగా ఉన్న షాపులను మున్సిపల్ అధికారులు తొలగించారు. రోడ్డుకు, ప్రజలకు ఇబ్బంది లంటూ షాపులు పెట్టొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడ వ్యాపారులంతా లబోదిబో అంటున్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చిరువ్యాపారులను టార్గెట్ చేసింది., నెల్లూరు లోనూ ప్రారంభం చినట్లు తెలుస్తోంది.

"వారాహి"కి రెడ్‌కార్పెట్..!

నెల్లూరు నగరంలోని మాగుంట లేవుట్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లా మారు తోంది. ఇక్కడ బ్రాండెడ్ స్టోర్స్, బంగారు, వస్త్రదుకాణాలు వచ్చాయి. నిత్యం వందలాది మంది ప్రజలతో కళకళలా డుతుంది. ట్రాఫిక్ ఇబ్బం దులంటూ, మున్సిపల్ అధికారులు ఇద్దరు కలిసి పేదోళ్లను తరిమేస్తున్నారు. ఇదే క్రమంలో పెద్దోళ్ల వ్యాపారాలకు రెడ్‌కార్పెట్ పరుస్తున్నారు. ఈనెల 25న ఇక్కడ ప్రారంభించిన 'వారాహి' వస్త్రదుకాణ యాజమాన్యం ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు ఆక్రమించుకొంటూ, ఇతర వాహనాలు రోడ్లలో వెళ్లకుండా చూస్తున్నారు. దుకాణం కింద పార్కింగ్ స్థలం ఉన్నప్పటికీ బయటే, రోడ్డుపై వాహనాలు నిలుపుతూ చేశారు. వాహనదారులు, పాదచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సి పల్, ట్రాఫిక్ అధికారులు ఇక్కడ కన్నెత్తి చూడడం లేదు. కొందరు అధికారులు, అధికారపార్టీ నేతల ప్రోత్సాహంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. పక్కనే కూత వేటు దూరంలోని ఎన్‌టిఆర్ పార్కు ముందు ఉన్న చిరువ్యాపారులు, పేదల అంగళ్లను తొలగించారు. పేదోడికి ఒక న్యాయం...పేదోడికి మరో న్యాయమా ఆంటూ బాధితులు ప్రశ్ని స్తున్నారు.

వాటర్ ప్లాంట్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు:సిపిఎం 25వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా మూతబడిన వాటర్ ప్లాంట్ ను రిపేరు చేయాలని కలెక్టర్ , కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసిన నేపథ్యంలో జిల్లా అధికారుల్లో కాస్తా కదలిక వచ్చినట్లుంది. బుజబుజనెల్లూరు ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ను సచివాలయ ఏఈ పరిశీలించారు. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక సిపిఎం శాఖ నాయకులు వాటర్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. వాటర్ ప్లాంట్ పరిశీలనకు వచ్చేసిన ఏఈతో స్థానిక సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మున్సిపల్ అధికారులు వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న జనరేటర్ ను తీసుకెళ్లారని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ఎంత మేరకు అవసరమో తెలియ జేశారు.కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే పెంచల నరసయ్య, సిపిఎం రూరల్ నాయకులు నందిపాటి మాల కొండయ్య, కే.కృష్ణమూర్తి, డి. వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

రాములుకు నివాళి

ప్రజాశక్తి-గుడ్లూరు:సిపిఎం సీనియర్ నాయకులు దామ రామచంద్రయ్య ఆలియాస్ రాములు వయసు రీత్యా అనారోగ్యం కారణంగా గురువారం రాత్రి మృతి చెందారు. గుడ్లూరు మండలం, సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు గుడ్లూరు లోని రాములు స్వగృ హానికి చేరుకొని ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలు మరువరానివని పలువురు కొనియాడారు. మద్దిశెట్టి జాలయ్య, సిపిఎం కార్యదర్శి బి వెంకయ్య, గుత్తి మల్లికార్జున, ముగులశెట్టి వెంకటేశ్వర్లు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

దూర ప్రాంతాలకు కుక్కల తరలింపు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది 16వ డివిజన్ రాజీ నగర్ ప్రాంతంలో 14 వీధి కుక్కలను ఏ బి సి సెంటర్ కు శుక్రవారం తరలించారు.16వ డివిజన్, బాలాజీ నగర్, బి.వి నగర్ వివిధ ప్రాంతాలలో కలిపి 75 కోతులను పట్టుకుని తరలించామని వెటర్నరీ వైద్యులు తెలిపారుకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి

మాట్లాడుతున్న ప్రముఖ అడ్వకేట్ ఫ్యామిలీ కౌన్సిలర్ పరిమళ

ప్రజాశక్తి-నెల్లూరు:డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం యువత భవితకు బంగారు బాటలు వేద్దామని డిఏఐఎఫ్‌ఎ నగర కమిటీ పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా శుక్రవారం వెంకటేశ్వరపురం ప్రాంతంలో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన భక్తులుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ కాలేషా బాషా, ప్రముఖ అడ్వకేట్ ఫ్యామిలీ కౌన్సిలర్ పరిమళ ప్రధానంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి, ఎలాంటి కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని విషయాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నగరంలో మాదకద్రవ్యాల వాడకం ఎక్కువ అయిందని, ఎక్కువగా విద్యార్థులు వీటిని వాడుతున్నారని, ఈ అంశం ఆందోళనకరమైన విషయమన్నారు. జీవీఎల కాలంలో నగరంలో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, చాప కింద నీరులా యువతకి చేరువవుతుందన్నారు. పోలీసు అధికారులు గంజాయి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకున్నప్పటికీ ఆ ముఠా మొత్తం ఏమాత్రం భయపడకుండా రవాణా చేస్తూనే ఉంటున్నారు. ఈ గంజాయి అక్రమ విక్రయాలు, రవాణా అంశాలపై పోలీసు యంత్రాంగం గట్టినిఘా పెట్టి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి రవాణా చేసే వారిని కఠినంగా శిక్షించాలని ఆదేవిధంగా ప్రభుత్వం అన్ని మండలాలలో కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామారావు, కార్యదర్శి కత్తి పద్మ, జన విజ్ఞాన వేదిక నాయకులు మాదాల రాము, డిఏఐఎఫ్ నగర అధ్యక్షులు తిరుపతి జగదీష్, నగర ఉపాధ్యక్షులు సురేంద్ర, నగర సహాయ కార్యదర్శి శేఖర్ ,రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు పునరంకితం కావాలి

ప్రజాశక్తి-కందుకూరు

మాట్లాడుతున్న నోడల్ అధికారిణి సయ్యద్ షాలిమా

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు పునరంకితం కావాలని, తద్వారా ఆరోగ్యకరమైన పరిసరాలు సాకారం అవుతాయని టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ అధికారిణి సయ్యద్ షాలిమా సుల్తాన ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. పర్యావరణం పట్ల బాధ్యతగా నడుచుకోవడం వల్ల రాబోయే తరాలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలంరమేష్

అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

-ఒక్కొక్కరికి రెండు లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు:నగరంలోని సంతపేట ప్రాంతంలోని మార్కెట్‌లో గురువారం రాత్రి చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సమాచారం తెలుసుకున్న సిపిఎం నాయకులు శుక్రవారం సంతపేట మార్కెట్లో పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులతో ఆయన మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగినట్లు బాధితులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నిరుపేదలైన పాత గుడ్డల వ్యాపారులు గత 60 సంవత్సరాలుగా ఈ మార్కెట్లో పాత బట్టలు అమ్ముకొని జీవిస్తున్నారన్నారు. అగ్ని ప్రమాదం కారణంగా వారు తమ జీవన భృతిని కోల్పోయారన్నారు. వారి జీవనాధారమైన షాప్స్, గుడ్డలు తగలబడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలైన వీరి దుస్థితిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నగర శాసనసభ్యులు నారాయణ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కరికి రెండు లక్షలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, షాపులను కార్పొరేషన్ నిధులతో మరమ్మతులు చేయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ నగర కమిటీ సభ్యులు ఎ శ్రీనివాసులు, బిపి నరసింహ, కెవి రమణారెడ్డి, సిపిఎం నాయకులు అమాన్, బాబు, సురేష్, బాబు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

ప్రజాశక్తి-నెల్లూరు :నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో "డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం" అన్న అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.వి. చలపతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ నగర్ సిఐ కె. సాంబశివరావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సంస్థతో తనకు ఉన్న అనుబంధం, సాన్నిహిత్యం గురించి తెలియజేశారు. అనంతరం గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రొపెసర్ ఎస్‌కె కాలేషా బాషా, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డ్రగ్స్ వాడితే ఎలాంటి రోగాలు వస్తాయే వాటి వల్ల మన ఆరోగ్యం ఎలా పాడవుతుందోనని విద్యార్థిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ. విజయ కుమార్, జేవీవీ నాయకులు ఉదయభాస్కర్, మాదాల రాము, జెవివి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ ఎస్. సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ సాంబశివరావు

ఘనంగా ఐలమ్మ జయంతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక వేదాయపాలెంలోని ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో రమేష్ ఆచారి, వెంగమాంబ, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరేడు రైతులకు న్యాయం చేయాలని నిరసన

ప్రజాశక్తి-కందుకూరు:కరేడు రైతుల భూ పోరాటానికి మద్దతుగా, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఇండో సోలార్ కంపెనీకి భూసేకరణకు ఇచ్చిన జీవో నెంబర్ 43ను రద్దు చేసి కరేడు రైతులకు న్యాయం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దామ అంకయ్య, యామాల మధు మాట్లాడుతూ కరేడు లో ఇండో సోలార్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం 8400 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 43ను రద్దు చేయాలని, జూలై 4వ తేదీ కరేడు సచివాలయం వద్ద జరిగిన గ్రామసభలో గ్రామస్తులంతా తమ భూములు ఇవ్వమని తీర్మానం చేశారన్నారు. అయినను ప్రభుత్వం అదిరించి బెదిరించి భూములు సేకరించడం మంచి పద్ధతి కాదన్నారు. భూములు ఇవ్వమని అన్నవారిని కేసులు పెట్టి భయభ్రాంతులతో గురి చేస్తున్నారన్నారు. అదేవిధంగా రైతులను పరామర్శించడానికి కరేడు గ్రామానికి వెళ్లకుండా పోలీసు వారు 30 యాక్ట్ విధించడం మంచిది కాదన్నారు. దీనివల్ల గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో కరేడ్ భూసేకరణ బిల్లును వెనక తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షాన్ వాజ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్, సాల్మన్ రాజ్, జిల్లా తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సిపిఐ నాయకులు

బ్యాంకర్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో బ్యాంకర్ల పాత్ర చాలా కీలకమని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వివిధ వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు. రైతులకు సమయానుకూలంగా వారి అవసరాలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు రొటావేటర్లు, కల్టివేటర్లు, స్ప్రేయర్లు, కట్టర్స్, లెవలింగ్ బ్లేడ్స్ మొదలైన వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మణిశేఖర్, నాబార్డు డిడిఎం బాబు, డిఆర్‌డిఎ పీడీ నాగరాజాకుమారి, మత్స్య, పశుసంవర్ధకశాఖల జెడిలు శాంతి, రమేష్‌నాయక్, ప్రభుత్వ, ప్రయివేటురంగ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

నకిలీ సిఐ అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు:పోలీసు యూనిఫారం ధరించి విజయవాడలో క్రైం బ్రాంచ్ సిఐఅని చెప్పుకుంటూ దర్జాగా తిరుగడమే కాకుండా మరి కొంత మందిని తోడు చేసుకోని అటవీశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి కొందరి నుంచి లక్షల రూపాయలు తీసుకొని తప్పించుకొని తిరుగుతున్న దేవళ్ల సాయి కృష్ణ,అతని తండ్రి దేవళ్ల పోలయ్యను వేదాయపాళెం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ శ్రీనివాసరావు నకిలీ సిఐ అరెస్టుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. దేవళ్ల సాయి కృష్ణ అనే వ్యక్తి తమకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఆన్‌లైన్ పద్ధతిలో నగదు తీసుకొని మోసం చేశారంటూ తూపిలి వినోద్‌కుమార్ బుధవారం ఫిర్యాదు చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నగర డిఎస్‌పి పి.సింధుప్రియ పర్యవేక్షణలో వేదాయపాళెం పోలీసు స్టేషన్ సిఐ అయిన తన ఆధ్వర్యంలో ఎస్‌ఐ శ్రీనివాసరావు , మరి కొంత మంది సిబ్బంది ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించామన్నారు. అందులో భాగంగా గురువారం రాత్రి10 గంటల సమయంలో తెలుగు గంగ ఆఫీసు ఎదురుగా, రాయల్ రెసిడెన్సీ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న సమయంలో విజయవాడ ప్రాంతానికి చెందిన క్రైం బ్రాంచ్ సిఐ పేరుతో ఉన్న నకిలీ ఐడి కార్డు, న్యూరో, ఆర్థో సీనియర్ డాక్టరుగా జె.సాయి పార్థసారది రెడ్డి పేరుతో మరో నకిలీ కార్డు, పోలీసు దుస్తులు, పోలీసు యూనిఫాంలో ఉన్న ఫొటో, నకిలీ నెంబరు ప్లేట్స్, ఏపిఎఫ్ పేరుతో ఉన్న బ్రౌన్‌కలర్ బెల్ట్, పోలీసు బోర్డు, బిఎండబ్ల్యూ వాహనం, పోలీసు సింహతాలాటం గల నెంబరు ప్లేట్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

స్మార్ట్ స్ట్రీట్ పైలట్ ప్రాజెక్ట్ సందర్శన

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ :స్థానిక మైపాడు రోడ్డు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ పైలట్ ప్రాజెక్టును మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఐ.ఎ.ఎస్., నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తో కలిసి సందర్శించారు.పట్టణ పురపాల శాఖ మంత్రివర్యులు పి. నారాయణ ఆలోచనల మేరకు వీధి వ్యాపారస్తులకు ఆర్థిక ఉన్నతిని కల్పించే దిశగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టు నిర్మాణ పనులను మెప్మా పీడీ పరిశీలించి వివిధ అంశాలను కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: పేదరిక నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చేపడుతున్న పలు పథకాలపై లబ్ధిదారులకు మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఐ.ఎ.ఎస్ అవగాహన కల్పించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల అవగాహన సదస్సులో శుక్రవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వై.ఓ నందన్, మున్సిపల్ మాజీ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంతకాల సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు:సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కొండాయపాలెం గేట్ గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి కోసం, ఉద్యోగాల నిమిత్తం, వైద్య అవసరాల కోసం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం కొండాయపాలెం రైల్వే గేటు వద్ద నుండి వందలాది వాహనాలు, వేలాదిమంది ప్రజలు గేటు దాటుతూ విపరీతమైన రద్దీ ఉంటుంది. ఈ ప్రాంతంలో కళాశాలల, వ్యాపార సముదాయాలు, హాస్పిటల్స్ పెరిగిన తర్వాత రద్దీ మరింత ఎక్కువ యింది. ప్రతి 15 నిమిషాలకు ఒకసారి గేటు వేయడం వలన అత్యవసర సమయాలలో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. 29.9.2025న సోమవారం సంతకాలతో కూడిన అర్జీలను కలెక్టర్‌కు ఇచ్చే కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య, పోతురాజు శ్రీనివాసులు, ఎన్. రమణయ్య, సిహెచ్ రత్నం , ఎ. శ్రీనివాసులు, వై. రంగయ్య, గురవయ్య, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

"స్వస్త్‌నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్"

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ :"స్వస్త్‌నారీ – స్వశక్త్ పరివార్ అభియాన్ "(ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రం) కింద గుడ్లూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పరకొండపాడు సచివాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జి రమ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన మహిళలకు నోటి, రొమ్ము కేన్సర్, గర్భాశయ క్యాన్సర్ లక్షణాల గురించి వ్యాధిపై అవగాహన కలిగించడం జరిగినది. షుగరు, బిపి,ఉన్నవారికి పరీక్షలు, రక్తహీనత గుర్తించుటకు టెస్ట్ నిర్వహించి మందులు అందజేశారు. క్షయ వ్యాధి గురించి, రక్తహీనత, అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం గురించి వివరించారు. కోడి గుడ్లు, బియ్యం కందిపప్పు, నూనె, అటుకులు రాగి పిండి,ఖర్జూరం,బెల్లం, పాలు గర్భిణులకు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రమేష్, సర్పంచ్ కె కొండయ్య, వైద్య, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్‌లో

కందుకూరులో

లింగసముద్రం (ముత్యాలపాడు)

ప్రజాశక్తి-లింగసముద్రం: 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని సచివాలయంలో బుధవారం నిర్వహించారు. ఐవైసిఎఫ్ కార్యక్రమం నిర్వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం గురించి వివరించారు. పౌష్టికాహారాన్ని వండి తల్లులకు చూపించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు:నమస్తే సర్ కందుకూరు ప్రాజెక్టు ఎసెక్టార్ లోని జనార్ధన కాలనీ 1 అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆధ్వర్యం లో సూపర్ వైజర్ షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యాక్టివిటీ పోషణ మహా లో పురుషుల భాగస్వామ్యం అనే నినాదంతో పురుషులందిరినీ ఆహ్వానించి పోషకారం పై చిరుధాన్యాల వంటల ప్రదర్శనల ద్వారా అవగాహన కలిగించారు. పోషకాహారం లో పురుషుల ప్రాముఖ్యత ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ మేనేజర్ శేషయ్య మాట్లాడారు.

అహ్మద్ బాషా సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:సిపిఐ సీనియర్ నాయకులు కీర్తిశేషులు అహ్మద్ బాషా ఆశయాలు ఆదర్శప్రాయమని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ అన్నారు. అహ్మద్ బాషా వర్ధంతి సందర్భంగా అజాద్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిత్వం గల మనిషి ఆయన అని అన్నారు.కార్యక్రమంలో జియా, షబ్బీర్, లతీఫ్ అహ్మద్, ఆసిఫ్ పాషా, అహ్మద్ బాషా, సర్ తాజ్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

నష్టాల ఊబిలో అన్నదాతలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అన్నదాతలు నష్టాల ఊబిలో కురుకుపోతున్నప్పటికి కూటమి ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమని సీపీఎం ప్రతినిధులు విమర్శించారు. తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలో ఈ నెల 28వ తేదీన నిర్వాహిస్తున్న రైతు సంఘం మండల మహాసభను పురస్కరించుకొని నరుకూరు సిఐ టియు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజా, మోచర్ల రాదయ్యలు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వెంకన్నపాలెం సిపిఎం ఆఫీసులో రైతు సంఘం మండల మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు మండలంలోని రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

కంపచెట్ల తొలగింపు పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక నవాబుపేట పుల్లమ్మ సత్రం ప్రాంతం సమీపంలోని మార్కెట్ యార్డులో జరుగుతున్న జంగల్ క్లియరెన్స్ పనులను పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయంలోపు పారిశుధ్య నిర్వహణ పనులను పూర్తిచేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. 38వ డివిజన్ అరవింద నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు పర్యటించారు. ఫిర్యాదు మేరకు డ్రెయిను కాలువలో మురుగునీరు ప్రవహించేందుకు అడ్డంకులు లేకుండా పూడికతీత చేపట్టమని సంబంధిత సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సర్వేయర్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక చట్ట సవరణ బిల్లును ఆపాలి

కావలిలో..



బుచ్చిలో..

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కార్మిక చట్ట సవరణ బిల్లును తీసుకొచ్చి, కార్మికులు 8 గంటలు చేస్తున్న పనిని 10 గంటలు చేయాలని బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఉదయగిరి సెంటర్లో అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు షేక్.రెహనా బేగం పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు 8 గంటల పని విధానాన్ని సవరించి 10 గంటల విధానాన్ని తీసుకురావడం చాలా దుర్మార్గమని, ప్రయివేటు పరిశ్రమలలో అవసరాన్ని బట్టి 13గంటలకు కూడా పని చేయించుకోవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం చాలా దుర్మార్గమన్నారు. ఇలాంటి చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని, కార్మికులు ఎన్నోపోరాటాలు చేసి ప్రాణాలను పణంగా పెట్టి 8గంటల పని విధానాన్ని సాధించుకుందన్నారు. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, పనికి తగిన వేతనాలను అమలు చేయకుండా, ఎన్నో సంవత్సరాలుగా పనులు చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా తక్కువ జీతాలు ఇచ్చి శ్రమ దోపిడీ చేస్తున్నదని కార్మికుల హక్కుల కోసం వేతనాలు కోసం సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా పని గంటలు పెంచుతూ, బిల్లును తీసుకొని రావడం కార్మికులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, వై.కృష్ణమోహన్, పి.తిరుపాలు, సిపిఎం నాయకులు జి.మధుసూదనరావు, యూనియన్ నాయకులు జయ, బాబు, వై.క్రాంతి కుమార్, కే.సుభాషిణి, జయంతి, కుమారి, చిన్నమ్మ, ఎల్.రాజలక్ష్మి, మున్సిపాలిటీ, అంగన్ వాడి, స్కూల్ స్వీపర్స్, ఆశా, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి తిసుకొచ్చిన 10 గంటల పనివిధానాన్ని రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలు తహాశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి కార్మికులకు, ఉద్యోగులు సాధించిన 8 గంటల పని విధానాన్ని ప్రభుత్వం దుర్మార్గంగా శాసనసభలో చట్ట సవరణ చేసి 10 గంటల పని విధానాన్ని బలవంతంగా తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వస్తే కార్మికులు ఉద్యోగులు తీవ్రమైన శారీరిక, మానసిక వత్తిడికి లోనవుతారని అందువల్ల వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్మికులు, ముఖ్యంగా మహిళ కార్మికులు పనిచేసే చోట్ల విపరీతమైన దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలన్నారు. కార్మిక చట్ట సవరణ బిల్లును వెనక తీసుకోవాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు దాసరి రాదయ్య, నాయకులు జానీ బాషా, మాల్యాద్రి, రమేష్, వెంకీ అంగన్వాడీ కార్యకర్తలు కవిత, అనిత, సుమ, అనూష, సుభాషిణి, సుప్రజ స్వర్ణ, హైమ, మౌనిక, సుగుణ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

కొత్తసత్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి మండల పరిధిలోని కొత్తసత్రం గ్రామంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ గ్రామంలోని ప్రజలకు లోక్ అదాలత్ సేవలు, ఉపయోగం వంటి అంశాలపై అక్కడకు వచ్చిన ప్రజలకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబరు, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, మెంబర్ యం.మాలకొండారెడ్డి వివరించారు. అలాగే ఆర్థిక లావాదేవీలు, భూముల కొనుగోలు విషయంలో న్యాయపరమైన సలహాలు, మైనర్ వివాహాలు వాటి పరిణామాలు మొదలగు చట్టాలు, అక్కడ వున్న వృద్ధులకు ఎలాంటి ఆసరలు, చట్టాలు వున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం కావలి మండల న్యాయసాధికారిక సంస్థ చైర్మన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ సభ్యులు ఆ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు లక్ష్మి నారాయణ, యానాది, శ్రీనివాసులు, హరిబాబు, శీను, స్థానికులు పాల్గొన్నారు.

అడ్వకేట్ కెనడికి పరామర్శ

ప్రజాశక్తి బిట్రగుంట : విశ్వనాధరావుపేట పంచాయతీ గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్, కావలి వైసిపి లీగల్‌సెల్ అధ్యక్షుడు కెనడీకి అనారోగ్యం కారణంగా నెల్లూరు డిఎస్ఆర్ న్యూరో కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయనను మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కెనడీకి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ వైద్య అధికారికి సూచించారు. ఆయనతోపాటు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పందిటి కామరాజు, నాయకులు, కెనడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

'డిబిఎస్'లో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-కావలి : స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా పాలిటెక్నిక్ విద్యార్థులు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రెటరీ దామిశెట్టి సురేష్ బాబు పాల్గొని మాట్లాడారు. కళాశాల జీవితంలో కొత్త స్నేహాలు, అవకాశాలను పెంచుతుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.వీ.రావు, ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజరాజేశ్వరిగా కామాక్షితాయి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి శరన్నవ రాత్రులలో భాగంగా 5వ రోజు శుక్రవారం కామాక్షితాయి అమ్మవారు శ్రీరాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఇఒ ఆయనను శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. శరన్నవ రాత్రుల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పింఛన్ పంపిణీలో అంగన్‌వాడీలను మినహాయించండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రతినెలా పంపిణీ చేసే సామాజిక పింఛన్ల నుండి అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వం మినహాయించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలు అధికారులను కలిసి వినతులు అందజేశారు. మండలంలో ఎక్కడాలేని విధంగా పట్టణంలోని 1వ సచివాలయం, అదేవిధంగా పల్లాపల్లిలోని మూడో సచివాలయంలో అంగన్‌వాడీ టీచర్లను పింఛన్లు పంపిణీ చేయమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వీరికి ఆగస్టు నుండి ఫించన్లు పంపిణీ నుంచి మినహాయింపు ఇచ్చిందని, అక్టోబర్ నుండి వీరు పంపిణీ చేయడం లేదని వారు అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, అంగన్‌వాడీ నాయకులు కవిత, సుమ, అనిత, సుప్రజ, అనూష, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

'స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మహిళలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు అన్నారు. కరటంపాడు పంచాయతీ జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో సర్పంచ్ పూనుగుంట రేవతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి సీనియర్ నాయకులు గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, సి.డి.పి.ఒ. సునీలత, సూపర్వైజర్ కస్తూరి, స్కూల్ హెచ్.ఎం మాలకొండా రావు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు, ఎఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను పోలంపాడు గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ఎంపిపిఎస్ స్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో కలిగిరి పిహెచ్‌సి వైద్య అధికారిణి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పూసాల వెంగపనాయుడు, పోలంపాడు సర్పంచ్ కల్లూరి రేష్మా, పిహెచ్ ఎన్ఎఫ్ఎస్ మేరీ, ఎఎన్ఎం లక్ష్మీ, మహిళ సంరక్షణ కార్యదర్శి బి.సౌమ్య, సూపర్ వైజర్లు నరసయ్య, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో మహిళా లోకం ఆరోగ్యవంతంగా ఎదిగితే శక్తివంత మైన కుటుంబాన్ని నిర్మిస్తారని ప్రముఖ గర్భ వైద్య నిపుణురాలు డాక్టర్ లక్ష్మీ పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని పుల్లారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో "స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్" పథకంపై ఆరోగ్యసదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎం.మాలకొండా రెడ్డి, అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మహేష్, పాతఊరు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మేఘనాథ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ సుభాషిణి, డాక్టర్.రామ్ సెంటర్ సహకారంతో ఉచితంగా స్థానికులకు విటమిన్ టానిక్స్ అందజేశారు. రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, టీబీ నివారణ వైద్యాధికారి ప్రసూన, సెంటర్ అర్బన్‌హెల్త్ సెంటర్ల సి.ఒ.లు చెన్నకేశవులు, సునీత, ప్రసాదు, డిఇఒ అనిల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డు పెద్దలు పోతుగంటి శ్రీకాంత్ తో ఆరోగ్య సూత్రాలపై ప్రతిజ్ఞ చేయించారు.

పాస్ పోర్ట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన **ఆవుల విష్ణువర్ధన రెడ్డి** తండ్రి **ఆవుల వెంకట కృష్ణారెడ్డి** కి సంబంధించిన పాస్ పోర్ట్ నెం: **Y8915510** గల నెల్లూరులోని కూరగాయల మార్కెట్ సెంటర్ లోని బాటా షోరూం దగ్గర కారు పార్కింగ్ చేసి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలను పగలగొట్టి దొంగలించినారు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
ఆవుల విష్ణువర్ధన రెడ్డి
తండ్రి **ఆవుల వెంకటకృష్ణారెడ్డి**
అనుమసముద్రం గ్రామం, ఏఎస్ పేట మండలం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **95384 31227.**

రేవూరులో 'పొలం బడి'

ప్రజాశక్తి-అనంతసాగరం : రేవూరులో గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి జిల్లా ఇండి గ్యాప్ పొలంబడి విజయకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎడిఎ శైలజా కుమారి, ఐసిఆర్ఎఫ్ వెంకటేశ్వర్లు, ఎఇఒ కృష్ణవేణి, విఎఎ శ్రావణి పాల్గొన్నారు.

విమానాశ్రయ భూముల పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తి మండలంలో విమానాశ్రయ నిర్మాణానికి భూములు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర విమానాశ్రయ అభివృద్ధి సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ పద్మజ తెలిపారు. శుక్రవారం మండలంలోని కేకేగుంట దామవరం రెవెన్యూ గ్రామాల పరిధిలో 1379 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న విమానాశ్రయ ప్రతిపాదిత భూములను అదానీ పోర్ట్స్ ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందంతో కలిసి పరిశీలించారు. 2018 సంవత్సరంలోనే విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభించాల్సిందని దాదాపు అనుమతులు అన్నీ వచ్చి ఉన్నా భూసేకరణ సమస్య కారణంగానే నేటికీ అసంపూర్తిగా నిలిచిపోయి ఉందని ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన రన్వే ఏ ట్రాఫిక్ కంట్రోల్ బిల్డింగ్ టెర్మినల్ బిల్డింగ్‌లో నిర్మాణం కోసం భూసేకరణ దాదాపుగా పూర్తయి ఉందని ఆమె అదానీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ నిర్మాణం ప్రతిపాదిత స్థలానికి విద్యుత్ సౌకర్యం ఎంత దూరంలో ఉందని, నీటి సౌకర్యాల గురించి ఆరా తీశారు. రవాణా సౌకర్యాలు అయిన రోడ్డు రైలు మార్గాల గురించి తహశీల్దారు పి.కృష్ణను అడిగి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. అదానీ పోర్ట్స్ ప్రతినిధులు పార్థషా (ఎయిర్ సైడ్ డిజైనర్) గౌరవ్ అదానీ విమానయాన సంస్థ ఉన్నత స్థాయి ప్రతినిధి తహశీల్దార్ పి కృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రియాంక, విలేజ్ సర్వేయర్లు సతీష్, పవన్ పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ అన్నారు. ఆత్మకూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అస్మా సూచనల మేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బిసి కాలనీలో ఉన్న ప్రజలకు ఫ్రైడే డ్రైడే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఎస్.సుధాకర్, జి.రవీంద్ర, ఎఎన్ఎం, ఆశావర్కర్ పాల్గొన్నారు.

లాజిస్టిక్ పార్క్‌ను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంటలో రైల్వే పరంగా ఉన్న 925 ఎకరాలను భూమిలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో తెలియజేశారు. కావలి నియోకవర్గ అభివృద్ధి చెందుతున్న తరుణంలో జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న రైల్వే భూములు నిరుపయోగంగా ఉన్నాయని, బిట్రగుంటలో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్ గోదాములను నిర్మిస్తే అభివృద్ధి చెంది, ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. అసెంబ్లీలో బిట్రగుంటలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన పెట్టినందుకు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఎస్ఐ సైదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం అర్ధరాత్రి గ్రామాల్లోని దొరసానమ్మ తోట, బ్యాంక్ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నారని సమాచారం వచ్చిందని, తాము వెళ్లేలోపు వారు పారిపోయారని తెలిపారు. మద్యం షాపుల సిబ్బంది, మందుబాబులు సమయపాలన పాటించాలని తెలిపారు.

వైసిపి నేతకు నల్లపరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : వైసిపి సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డిని శుక్రవారం మండలంలోని కొమరిక గ్రామంలోని ఆయన నివాసం వద్ద మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితుల గూర్చి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, గూడూరు శివకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHEK NAYABRASUL** (OLD NAME) Residing at 1-14, Bhogyamvari Palli, Vempadu Post, Varikuntapadu Mandal, **SPSR** Nellore District, Andhra Pradesh, Pin 524227. Here by declare that I have Changed my Name as **SHAIK NAYAB RASUL** (NEW NAME) S/O **SHEK MAHABUBSAHEB** FOR ALL PURPOSES

కోవూరులో వైసిపి భూస్థాపితం

ప్రజాశక్తి-కొడవలూరు



రాబోవు రోజుల్లో కోవూరు నియోజక వర్గంలో వైసిపి భూస్థాపితం అవుతుందని కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని పిఎస్ఆర్ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో చలపతిరావు చేసిన దౌర్జన్యాలకు రౌడీజాలకు దాడులకు సంబంధించి చట్టం తన పని తాను చేసుకుని పోయిందన్నారు. అరెస్టుకు సంబంధించి తమ ఎంఎల్ఎకు, నాయకులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అసెంబ్లీలో కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ప్రతి సమస్యపై మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి అసెంబ్లీ టైగర్‌గా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ నాయుడు, కోవూరు మండలాధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు ఇంత మల్లికార్జున్‌రెడ్డి, మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, గరికిపాటి రాజేంద్ర కోటమిరెడ్డి, అమరేందర్ రెడ్డి, జొన్న శివకుమార్, చెక్క మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జొన్నపంట సాగుపై అవగాహన

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రైతులకు జొన్నపంటలో యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. మదన్ మోహన్, కృషి విజ్ఞాన కేంద్రం, సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె. కిరణ్ కుమార్ రెడ్డి, విఎఎ దినేష్, రైతులు పాల్గొన్నారు.

In the Court of the Principal Senior Civil Judge : Nellore.
Creditors .I.P.No. 53 / 2025

P.Rajyalakshmi, W/o Late **P. Ramesh,** - Petitioner / Creditor
Vs
1. D. Sunil, S/o **D.Venkatasubbaiah**
2. Bitra Rambabu, S/o Late **D.Lakshmaiah,**
3. Karanam Adinarayana,
S/o **Karanam Sanyasi Demullu** - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు 1వ రెస్పాండెంట్‌ను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంట్ ద్వారా జి.పి.ఎ. పొందిన 2వ రెస్పాండెంట్ 3 రెస్పాండెంటు పేరిటికి వ్రాయించి ఇచ్చిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించిన **రిజిష్టర్డ్ విక్రయ పత్రం తేది : 08-05-2025 డాక్యుమెంటు నెం.4113/2025** (ఎస్ఆర్ఓ, నెల్లూరు) రును రద్దు పరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో **ఐ.పి.నెం.53/2025**ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.పై ఎవ్వరికైననూ ఆక్షేపణలు ఉన్నయెడల **తే27-10-2025ది న ఉదయం 10.30 గంటలకు** పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినదిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE

In Potti Sri Ramulu Registration District, Nellore Sub District, Nellore Municipal Corporation, Nellore Bit-2, S.No.1030/B, in Nellore City, in Harinadhapuram area, Ward No.16/3, D.No.953, as per property tax receipt the D.No. 16-11-953, Assessment No.1031082750 in which ACC Sheets house constructed in 15 ankanams or 120 sq. yards, in total 360 sq. yards land along with doors, door frames, almaras, windows, electricity service connection, fittings, bath room, water tap connection etc., along with all appurtenants attached to the said house as narrated in sale deed Dt. 8-5-2025 vide Doc. No. 4113/2025 within the following **boundaries :- East :** House of Varigonda Jyothi, **South:** House of Palakshmi Neeraja, **West :** Road, **North:** House of Janu.

ఎం.నాగరాజు, ఎం.ఎ., బి.ఎల్.,
తుమ్మా చిట్టిబాబు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the VIII Addl. District Judge : Nellore.
A.S.No. 111 / 2024

Mulumudi Suresh Babu - Appellant / Plaintiff
Vs
Panditi Siva Kumar Reddy - Respondent / Defendant

Notice

To,
Panditi Siva Kumar Reddy,
S/o **Babulu Reddy,** resident of D.No.16-13-417, Rohini Nagar, Harnadhapuram, Nellore, SPSR Nellore District.

పై నెంబరున అప్పిలెంట్/వాది తే16-08-2024దిన నెల్లూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.574/2019 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం **తే17-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేమన గోపి, బి.కాం., ఎల్.ఎల్.బి.,
అప్పిలెంట్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 485 / 2025

Union Bank of India,
Chinna Bazaar Branch,
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Chejarla Sivaiah - Defendant

Notice

To,
Chejarla Sivaiah, S/o **Anandam Chary,**
Residing at D.No. 19-2-37,
Kamati Vari Street, Chinna Bazar, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే09-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge : Nellore.
O.S.No. 23 / 2017

Nenduri Sri Chendrika Rao, Represented by her General Power of Attorney Holder **D.V.S. Gayathri Devi** - Plaintiff
Vs
1. Pathapati Venkata Subba Rao and 5 others - Defendants

Notice

To,
D4. P. Rajeswari,
D/o **P.Lakshmi Kantha Rao,**
D6. P.Lakshmidevi, D/o **P.Lakshmi Kantha Rao,** D4 & D6 are residing at D.No.23/1245, Aravind Nagar, Nellore Town, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి దావా బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 4, 6 ప్రతి వాదులైన మీకు నోటీసు నిమిత్తం **తే06-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేమన గోపి, బి.కాం., ఎల్.ఎల్.బి.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 787 / 2024

State Bank of India,
VMC Branch, Nellore.
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Vakati Prasanna - Defendant

Notice

To,
Vakati Prasanna, W/o Late **Vakati Praveen Kumar,** Residing at 25-7-218, C-Block, Vengal Rao Nagar, Podalakur Road, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే09-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 166 / 2023

State Bank of India,
VMC Branch, Nellore.
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Yaturu Suresh Kumar - Defendant

Notice

To,
Yaturu Suresh Kumar,
S/o **Yaturu Venkaiah,**
residing at #B-10/152, Gandhi Nagar, Buchireddypalem, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే27-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 756 / 2024

State Bank of India,
Venkataramapuram Branch,
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Mohit Services,
Rep. by its Prop: **Annam Suresh** - Defendant

Notice

To,
Mohit Services, Rep. by its Prop: **Annam Suresh,** residing at #16-2-582, Srinivasa Agraharam, Mini Bypass Road, Beside Netaji Statue, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే28-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the VI Addl. District Judge Com Family Judge : Nellore
E.P.No. 581 / 2023
O.S.No. 113 / 2015

Numburu Mohan Rao - D.H.R
Vs
Namineni Audi Seshaiah - JDR

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జెడిఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే15-10-2025 దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District, Vinjamur Sub Registration Vinjamur Mandal, Nallagonda Village, dry land situated in **Item No.1:** S.No.159/1 an extent of Ac. 0-73 Cents, S.No.158 an extent of Ac.5-72 Cents, total extent of Ac.6-45 Cents and **bounded by: East :** Land of Ankenapalli Penchala Reddy, **South:** Land of Annapareddy Lakshmamma and Lingaladinne Penchala Reddy, **West:** Land of Akkula Ramanaiah, **North :** Land of Rupeneni Pedda Subbaiah, With all its easementary rights.
DHR Value Rs. 1,25,142/-
Amina Value Rs. 2,92,000/-
Market Value Rs.1,31,400/-
Item No.2: S.No.159/2 an extent of Ac. 0-59 Cents and **bounded by: East :** Land of Lingaladinne Sekhar Babu, **South:** Land of Bomma Vengaiah, **West:** Land of Lingaladinne Penchala Reddy, **North :** Land of Bommireddy Buddaiah. With all its easementary rights.
DHR Value Rs. 1,01,126/-
Amina Value Rs. 2,36,000/-
Market Value Rs.10,29,600/-
Item No.3: S.No.136/1 an extent of Ac. 3-34 Cents and **bounded by: East :** Land of Lakshmamma, **South:** Land of Bogala Narasaiah, **West:** Land of Unta Ramaiah, **North :** Land of Takkelapati Chenchuramaiah, With all its easementary rights.
DHR Value Rs. 5,72,560/-
Amina Value Rs. 13,36,000/-
Market Value Rs.1,06,200/-
Item No.4: S.No.138/1 an extent of Ac. 1-23 Cents and **bounded by: East :** Land of Bogala Narasaiah, **South:** Land of Polu Jayarami Reddy, **West:** Land of Bogala Narasaiah, **North :** Land of Unta Ramaiah. With all its easementary rights.
DHR Value Rs. 2,10,880/-
Amina Value Rs. 4,92,000/-
Market Value Rs.6,01,200/-
Item No.5: S.No.101 an extent of Ac. 0-62 Cents, S.No.100 extent of Ac.0-13 Cents total extent of Ac.0-75 Cents and **bounded by: East :** Land of Annapureddy Nagaraju, **South:** Land of Namineni Audiseshaiah, **West:** Land of Regalagada Nagaraju, **North :** Land of Lekkala Penchalaiah. With all its easementary rights.
DHR Value Rs. 1,28,550/-
Amina Value Rs. 2,48,000/-
Market Value Rs.2,21,400/-
Item No.6: S.No.198/1, an extent of Ac. 2-67 Cents and **bounded by: East :** Land of Pesala Peda Veeraiah, **South:** Land of Bheemavaram Gundeiah, **West:** Land of Bheemavaram Gundeiah, **North :** Land of Lekkala Penchalaiah. With all its easementary rights.
DHR Value Rs. 4,57,694/-
Amina Value Rs. 10,68,000/-
Market Value Rs.1,11,600/- + Rs.23,400/-
Item No.7: S.No.138/1, an extent of Ac. 0-61 Cents and **bounded by: East :** Land of Bugala Narasaiah, **South:** Land of Polu Jayarami Reddy, **West:** Land of Bugala Narasaiah, **North :** Land of Namineni Audi Seshaiah, With all its easementary rights.
DHR Value Rs. 1,04,554/-
Amina Value Rs. 2,44,000/-
Market Value Rs.1,09,800/-
Item No.8: S.No.178, an extent of Ac. 3-22 Cents and **bounded by: East :** Land of Namineni Audi Seshaiah, **South:** Land of Namineni Audi Seshaiah, **West:** Land of Annapareddy Subbamma, **North :** Land of Annapureddy Malakondaiah.
DHR Value Rs. 5,51,992/-
Amina Value Rs. 12,88,000/-
Market Value Rs.5,79,600/-
Item No.9: S.No.118, an extent of Ac. 2-93 Cents and **bounded by: East :** Road, **South:** Land of Pattipati Pedda Pullaiah, **West:** Land of Namineni Audiseshaiah, **North :** Land of Rupeneni Tirupal Naidu, With all its easementary rights.
DHR Value Rs. 5,02,258/-
Amina Value Rs. 11,72,000/-
Market Value Rs.5,27,400/-
Item No.10: S.No.118, an extent of Ac. 6-93 Cents and **bounded by: East :** Road, **South:** Land of Namineni Audiseshaiah, **West:** Land of Namineni Audiseshaiah, **North :** Land of Namineni Audiseshaiah. With all its easementary rights.
DHR Value Rs. 11,87,970/-
Amina Value Rs. 27,72,000/-
Market Value Rs.12,47,400/-
Item No.11: S.No.151, an extent of Ac. 5-09 Cents and **bounded by: East :** Land of Rupeneni Venkata Subbaiah, **South:** Land of Rupeneni Subbamma, **West:** Land of Rupeneni Tirupalu, **North :** Land of Busireddy Obulu Reddy. With all its easementary rights.
DHR Value Rs. 8,72,556/-
Amina Value Rs. 20,36,000/-
Market Value Rs.9,16,200/-
Item No.12: S.No.159/2, an extent of Ac. 1-19 Cents and **bounded by: East :** Land of Bomma Vengaiah, **South:** Land of Lekkala Chinnapa Reddy, **West:** Land of Lingaladinne Lakshmamma, **North :** Land of Veeramreddy Chinna Kishtaiah, With all its easementary rights. Total extent of Item No.s 1 to 12 is Ac.35-00 Cents Market Value is Rs.1,00,00,000/-
DHR Value Rs. 2,03,294/-
Amina Value Rs. 4,76,000/-
Market Value Rs. 2,14,200/-

DHR Value Rs. 1,00,00,000/-
Amina Value Rs. 1,39,48,000/-
Market Value Rs. 63,00,000/-

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, వేదాయపాళెం, నెల్లూరు. సెల్: **93471 06262**

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 1204 / 2022

Union Bank of India, Erstwhile Andhra Bank, V.R.C. Branch, Nellore. Rep. by its **Senior Branch Manager** - Plaintiff
Vs
Shaik Sardhar - Defendant

Notice

To,
Shaik Sardhar,
Residing at Edga Masjid, Santhapet, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే20-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Civil Judge, (Senior Division) Kavali.
E.A.No. 67 / 2024
E.P.No. 11 / 2024
O.S.No. 37 / 2011

Between :
M. Shyam prasad, S/o **Srinivasulu,**
Rep by its GPA Agent, **M.Babu Rao,**
S/o **Srinivasulu,** Kavali. - Petitioner / DHR
Vs
The State of A. P.,
Rep by District Collector Nellore,
and others - Respondents/JDR's

Notice

To,
R3) **R.Lakshmi,** W/o Late **Animi Reddy,**
(2nd JDR) DNo. 27- 2-1125,
Old No. 27-4- 898. Lakshmi Nilayam,
Opp to Gouda Hostel Street,
Ananda margam, Agraharam Veedhi,
Balaji Nagar Nellore - 524002. అనువారికి,

ఈ నంబరున ఈ E.P.లోని 2 వ Respondent / JDR R.Animireddy చనిపోయినందున వారికి వారసులుగా మిమ్ములను 3వ రెస్పాండెంట్‌గా చేర్చమని కోరి, LR పిటిషన్ దాఖలు చేసుకొని ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే09-10-2025ది.కి** వాయిదా వేయబడి ఉన్నది. ఆదినం **పగలు 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, మీకు గల అక్షేపణలు తెలుపు కోవలసి ఉన్నది. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 09-10-2025

(By Order)
ఇట్లు,
I.Saiprasad
పిటిషనర్/ DHR తరుపు న్యాయవాది, కావలి.

నోటీసు

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలు
OS NO: 39/2017 లోని IA NO 64/2024

వున్నం రజని ...వాది
మరియు
కోక అంజయ్య మరియు ఇతరులు ...ప్రతివాదులు

To,
మేకపాటి పల్లవి చౌదరి, D/o. వెంకట క్రిష్ణ, హిందు, స్టూడెంట్, డి.నెం.9-6, సినిమా హాలు సెంటర్, గుడ్లూరు గ్రామం, గుడ్లూరు మండలం, (పూర్వపు ప్రకాశంజిల్లా) ప్రస్తుతపు ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా **(7వ రెస్పాండెంట్)**

పై తెలుపబడిన దావా ఒ.యస్. నెం. 39/2017లో గల ఐ.ఎ. నెం. 64/2024 నందు.7వ రెస్పాండెంట్ అయిన తమరికి పలుమార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపియున్నరు, కాని అవి మీకు జారీ కానందున ఈ దావాలోని పిటీషన్ నెం.64/2024తాలూకు కోర్టువారి నోటీసును పేపరు ప్రకటన ద్వారా తెలియపరుచుటకు, శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన పేర్కొన్న దావా నెం.39/2017లోని ఐ.ఎ.నెం. 64/2024లో 7వ రెస్పాండెంటు అయిన మీరు ఈ పేపరు ప్రకటనను, సదరు ఐ ఎ నెం.64/2024 దావా నోటీసుగా భావించి తేది. 06.10.2025 ఉదయం 10.30 గంటలకు మహారాజశ్రీ ఒంగోలు లోని 3వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారి సమక్షంలో తమరు స్వయంగా గానీ, లేదా తమ వకీలు ద్వారా గానీ హాజరై, మీ సంజాయిషీని, మీ వాదనను తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షమున పై నంబరు దావాలోని పిటీషను నెం.64/2024ను తీర్మానింపబడును.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జిల్లా కోర్టు జడ్జి వారి అనుమతిన ఈ ప్రకటన ప్రచురించడమైనది.

ఒంగోలు,
తేది 25-09-2025

ఇట్లు
పిట్టల లక్ష్మయ్య
బి. నాగేశ్వరరావు,
అడ్వకేట్స్
ఒంగోలు